

# కాళి హైమవతి.. శివరాత్రి నయని..

ఉషశ్రీ పురాణపండ

“శ్రీ వక్షోజకురంగనాభ మెదపై జెన్నొంద…

అబ్బబ్బ! ఎన్నిసార్లు చదివినా రావటం లేదండీ; మరీ మొట్టమొదాటగానే యింతింత పెద్ద పద్యాలు చదివేస్తే మరీ పుస్తకాలన్నీ అయిపోతాయనుకోండీ, అప్పుడేమిటి చదవటం? మా ఊళ్ళో నేం సుబ్రహ్మణ్యశాస్త్రిగారని ఓ గొప్ప శాస్త్రుల్లుగారుండేవారుట. ఆయనకేం చిన్నప్పుడస్సలు చదువొచ్చేది కాదుట. వాళ్ళ నాన్నగారేమో ముక్కోపి. మీకూ ఉండేదిట కాదూ కోపం ... పెళ్ళయాక పోయిందేం? ఎంచక్కా కోపం లేకపోతేనే బావుంటుంది. మా పెదనాన్నకేం చిన్నప్పట్నుంచీ కోపమేట. ఇప్పటికి డెబ్భై దాటాయా? అయినా ఆయన కోపం పెరుగులా తోడుకుంటూన్నదే కాని వెన్నలా కరగటం లేదు.

మొట్టమొదట గృహప్రవేశానికొచ్చాం చూశారా...అప్పుడు మిమ్మల్ని గురించి విని ఎంత భయపడిపోయానో, నా మీద కూడా అంతకోపం పడతారేమోనని. మీరు నా మీద ఎప్పుడూ కోప్పడరు కాదూ! నేను మీకంటె చిన్నదాన్ని కాదూ? నా మీద కోప్పడకుండా ఏదన్నా తప్పుచేస్తే, నెమ్మదిగా–ఎవరూ లేనప్పుడు పిలిచి చెప్తూంటారు కదూ? నలుగురిలోనూ ఏదన్నా అంటే, నాకు అభిమానం వెయ్యదూ? అయినా అసలు మీకు నామీద ఎప్పుడూ కోపంరాదుగా. నామీద ఎవరికీ కోపం కలగదు. నేనెప్పుడూ జాగ్రత్తగానే ఉంటాను.

ఆ రోజు నేం, ముందుగా నాకేం తెలీదు. నిజం...ఎంతొట్టు పెడితే అంతొట్టు. మా వాళ్ళూ చెప్పలేదు పెళ్ళిచూపులకొస్తున్నట్టు. అందుకనే నేనేం యిరుగుపొరుగువాళ్ళ నగలన్నీ దిగేసుకొని సిల్కుచీర కట్టుకోలేదు. మామూలుగానే మధ్యాహ్నం కాఫీలయాక చెల్లాయిలు రుక్మిణీకళ్యాణం పాడుతూంటే వింటూ కూర్చొని, కాస్త చల్లబడ్డాక నూతి దగ్గరకు వెళ్ళి మొహం కడుక్కొని చెంపలు దువ్వుకుని బొట్టు పెట్టుకుంటుండగా మీరంతా వచ్చారు.

వాట్లోకి మగాళ్ళుంటే మేమెవళ్ళం అటు రానేరాం. మా చిన్న చెల్లి అయినా సరే ...మీ రెరగరా ఏమిటి...ఉత్తినే నేను చెప్పటం కానీ...మీరు పలకరించేవరకూ మా పెద్ద చెల్లి కూడా మీతో మాట్లాడిందా?

ఆరోజున మీరొచ్చారా, ఎవరో స్నేహితులనుకున్నాను. బొట్టెట్టుకొని దొడ్లో మల్లెపందిరి వార చాప వేసుకుని కాస్సేపు హార్మనీ వాయించుకుందామని వెడుతున్నాను. వాకిట్లో మీరంతా ఏదో మాట్లాడుతున్నారు. ఒక్కసారి అటొచ్చి చూద్దామనిపించింది.

## శ్రీమతి సల్లాపం

నాకుకూడా తోచకపోలేదు. అప్పటికయిదారు నెలలనుంచీ నా పెళ్ళి ప్రయత్నాలు సాగుతున్నాయి. అంచేత ఎవరన్నా చూసుకోనెందుకు వచ్చారేమో అనుకున్నా. అయినా నాన్న చెప్పందే అటు రావచ్చునా అనిపించింది. అక్కడికీ ఓ సారి తలుపు సందులోంచి చూశా. సరిగ్గా అదే సమయానికి మీరూ అటు చూశారు. నా గుండె ఝల్లుమంది. తలుచుకుంటే యిప్పటికీ పులకరెత్తుతుంది!

గుండెలమీద చేతులుంచుకుని వెళ్ళిపోయాను. మీరింకా అటే చూస్తూ ఉంటారని నాకు తెలుసు. కానీ పెళ్ళికాని పిల్లని. మరి...అలా తలుపు సందుల్లోంచి చూస్తే ఏం బావుంటుందీ...

ఇంతట్లోకీ వదిన పిల్చి, నా చేతికి రెండు కాఫీ గ్లాసులిచ్చి, తనో రెండు తీసికొని వచ్చింది. వదిన వెనకాలే పిల్లిలా అడుగుల్లో అడుగులు వేసుకుంటూ వచ్చాను. తలపైకెత్తానా? గుండె దడదడలాడిపోయింది. నిజంగా పెళ్ళిచూపులకే అని తెలిస్తే ఆ పాటికూడా నడవలేనేమో అనిపించింది. ఎలాగో గ్లాసు మీముందూ, మీ ప్రక్కనున్న మీ మేనమామగారి ముందూ నా చేతినే పెట్టించారు.

అప్పుడొక్కసారి కోరగా చూశాను.

అంతలోనే సిగ్గూ, సిగ్గుతో భయం.

అదేమిటో నేను మొదట్నుంచీ అంతే. ఇప్పుడయినా సరే నేను మా యింటికెళ్ళి ఓ వారంరోజులుండి వస్తానా? మళ్ళీ కొత్తగా ఉంటుంది మీతో మాట్లాట్టానికి.

ఎంత సిగ్గేసి పోయిందో ఆ క్షణంలో...

మీరు గమ్మని నా చెయ్యి పట్టుకుటారేమో...

ఏమిటో నా పిచ్చిగానీ ఎంత యిదయినా అలా పట్టుకుంటారా?

నేను గ్లాసు అలా ఉంచి చక్రకోయిలా గిర్రున తిరిగి జువ్వలా దూసుకు గదిలోకి పోవాలనుకున్నాను.



మద్రాసు టి. యు. సి. ఎస్. బ్రాంచిలన్నింటిలోను ఇప్పుడు లభించును.

# కాళీ హైమవతీ శివా త్రి నయనీ...

అప్పటికే మీరు కూర్చున్న చోటు కాదు కూగా ఉన్న గదిలో రగు పరచి హార్మనీ సిద్ధం చేసినట్టు నాకు తెలిసే తెలీదు.

నెమ్మదిగా వదిన వెనకాలే వచ్చు న్నాను.

వదిన నన్ను హార్మనీ ముందుకు నడిపించింది.

నాకేం అర్థం కాలేదు; కొంత కాక పోనూ లేదు.

బుజాలట్టుకు కూర్చోబెట్టింది.

'ఓ పాట పాడమ్మా. వింటారు.' అన్నాడు మా నాన్న.

నా అనుమానమే నిజమై పోయింది. అయినా అంతనమ్మకం కలగలేదు. అంటే, అంత నాకు తెలీకుండా జరుగుతుందా అని. తరవాత తెలిసింది లెండి, మీరు అలా అయితే కాని రానన్నారని. నేను కనక సరిపోయింది కానీ, మరో పెంకిపిల్ల అయితే ఏమయేది?.........

ఔను కానీ యింకో రెండు తమల పాకులు చిలకలు చుట్టిస్తూ నుండండి.

మీకు కోపంగా ఉందా? నేను పుస్తకం చదవటం లేదనీ. చదువుతాలెండి. ఇదిగో మరీ... ఈ రెండు ఆకులూ మీకిచ్చేశాక...

ఏం...ఏదీ ఒక్కసారి యెక్కిరిపించరూ?...పండిందో లేదో చూస్తాను. ఒక్కసారి ఎక్కిరిపిస్తారుట.

పోనీ ముందు నేనూ...

అబ్బే, నా నాలికా పండలేదు. ఇంకో రెండాకులికి సున్నంరాసి ఇస్తానేం. నేను కూడా వేసుకోవద్దూ మరి...

మరింక మీరు మా చెల్లిని చీటికి మాటికీ వేళాకోళం చేస్తూండకండి. ఈడొచ్చిన పిల్ల కాదూ? మరీ అంత మూగనోము పట్టకండి. అది మరీ బాధపడుతుంది.

వెనకటిసారి—జ్ఞాపకం ఉందా? రాత్రి వచ్చి ప్రొద్దుటే వెళ్ళిపోయారు. అప్పుడేమో దానికెంత కోపం వచ్చింది! కోపం కాదు-అన్నట్టు మరిచిపోయాను. మా చిన్న చెల్లి మొన్న ఆదివారంనాడు కొబ్బరాకుల చాపమీద కూర్చుంది తెలుసా? ఔనుకానీ మరీ రామాయణంలోనూ సీతారాముల కథే కాదూ ఉంటుంది.

అయితే సీత రాముడి పెళ్ళాం కదా! సీతాదేవికి శాంత అనే ఆడపడుచుం దంటా రేమిటండీ? దశరథుడి కసలు ఆడ పిల్లలు లేనిదే, ఈ ఆడపడుచు ఎలా వచ్చిందో?

మరయితేనూ పార్వతీదేవి పెళ్ళికూడా రామాయణంలోనే ఉంటుందా? భారతంలో ఉంటుందా? మీరు రుక్మిణీ కళ్యాణం చదివారా? మీరెప్పుడూ అంతే. నేనే మాటన్నా మీకు హాస్యంగా ఉంటుంది! నాకు తెలీకడుగుతానుకానీ— అదేనండీ, తెలీక కాకపోతే, తెలిసి అడుగుతారా ఏమిటీ?- అదిగో మీకు చికాగ్గా ఉన్నట్టుంది.

పోనీ మనం మా ఊరెప్పుడు వెడదాం చెప్పండి. ఇప్పుడు-అంటే-రేపొద్దున మనం వెళ్ళిపోతామా! వెళ్ళాక పది రోజులేమో మనింటి దగ్గరుందాం. అక్కడనుంచి మీ అక్కయ్యగారింటిదగ్గర సరిగ్గా నాలుగు రోజులంటే నాలుగు రోజులుందాం. అయిందా?... మరీ... యింకెక్కడికి కడదాం? మళ్ళీ వచ్చి మనింటిదగ్గర ఓ వారం ఉంటే సరిగ్గా నెలవుతుంది. పోన్లెండీ... నాలుగైదు రోజులు లేదా...అంతేనా? తక్షణం బయల్దేరి మా యింటికొచ్చేద్దాం. ఏం? మీరెంతో మంచివారుటా, వచ్చేద్దామా? వద్దా?

మీ ఇష్టం... మళ్ళీ వేసంకాలం వెళ్ళిపోతే సంవత్సరం దాకా సెలవులు రావుగా? అందుకనీ ఓసారి చూసిపోదాం.

ఒట్టేనా!

నిజంగా తీసుకొస్తారు కదూ.

ఒక్కరోజే ఉండి వెళ్ళిపోదాం.

అదిగో మా చెల్లి పక్కలేసి పిలుస్తూన్నట్టుంది.

ఏదీ మీ నోరు పండిందా?

ఒక్కసారి ఎక్కిరిపించండీ... ఏదీ... హమ్మయ్యో, ఎంత ఎర్రగా పండిందో లక్కలాగానూ... నాకొక్కస్త తమ్మ పెడ్తారుటా!

ఊఁ లేవండీ...ఇప్పుడు చదవనా...

శ్రీ వక్షోజ కురంగ నాభ మెదపై...ఈ పద్యం మీకొచ్చునా. అప్పగించండీ..."

—వచ్చే వారం మరొకటి]

★


# మలబద్ధకము మిమ్ము క్రుంగ దీయుచున్నదా?




అవును, మలబద్ధకము చాలా బాధ కలిగించును. అది మిమ్ము క్రుంగదీస్తుంది. మాంద్యం కలిగిస్తుంది. నిరుత్సాహుల జేస్తుంది. అయినా ప్రపంచంలో లక్షలాది ప్రజలు ఒక్కదినం కూడా బాధపడరేమి. ఇందుకు కారణం అతి సులభమైన, నమ్మకమైన మందు బ్రూక్‌లాక్స్ కనిపెట్టుటే. రుచికరమైన యీ చాకొలెట్ లేది మందు మల విసర్జనం మామూలుగా కలిగించి మీ శరీరంలోని అపరిశుద్ధమును తీసివేయును. నిద్రకు ముందు ఒక చిన్న ముక్క తీసికొని, దీనివలన కలిగే లాభాన్ని మరునాడు అనుభవించండి. మీరు ఎక్కువ ఉత్సాహంగా, బాగా, శక్తివంతంగా వుండగలరు. మీరు చాలా మెరుగుగా కన్పిస్తారు.

బ్రూక్‌లాక్స్
మిమ్ము రాత్రికి రాత్రి
సరిదిద్దును
(వెస్ట్ మినిస్టర్ లాబొరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి నిర్మాణము.)

ఇండెంటింగు ఏజంట్లు: ఓరియంటల్ మర్కెంటైల్ ఏజన్సీ మద్రాసు-1
బ్రాంచి : 17/117 నాగేశ్వరరావురోడ్, విజయవాడ-2.



హో జె ★

జర్మన్ డొమెస్టిక్ పంపుసెట్టు: $\frac{1}{2}$ హా. ప. విటీ కరెంటుమీద, 75 అడుగుల సక్షనువరకూ పని చేస్తుంది. బెడ్ ప్లేటు, ఫౌండేషను, ఫుట్ వాల్వు అవసరం లేదు. సక్షను గోట్టంమీద బిగించ వచ్చును.

తాతా—ప్రభాత
విజయవాడ-2.



# కాళీ హైమవతీ.. శివాత్రినయని..

"ఘనుడా భూసుర డేగెనో
నడుమ మార్గశ్రాంతుడై చిక్కెనో..."

*  *  *

"చాల్లే, నా ప్రాణానికి ఈ భాగవతం వచ్చిపడింది. ఇంకా తెల్లారిందో లేదో, అప్పుడే ఆరంభించావూ! నీకూ, మీ నాన్నకీ సరిపోయిందే మాతల్లీ! తల్లినిగదా, కన్నదాన్నికదా నా మాటంటే అంత లక్ష్యం లేకుండాపోయిందేమే? ఎందుకొచ్చిన చదువూ? మళ్ళీచూస్తే పన్నెండేళ్ళు ముడికింద కొచ్చాయి. ఏవన్నా అంటే ముక్కూ, మొహం ఏకంచేసుకోవడం మాత్రం తెలుసు. ఎన్ని చదివితే మాత్రం ఏమిటే .. తల్లిచెప్పినమాట విననప్పుడు...భారతాలూ, భాగవతాలూ చదివితే వస్తుందా పరమార్థం? వద్దు మొర్రో అంటూంటే విన్నారా ఆయనమాత్రం? ఎందుకిప్పుడీ భాగవతం అన్నాను. బెల్లం కొట్టిన రాయిలా ఊరుకుంటారం తే! నా నోరు నొప్పెట్టేదాకా నేనరవటం తప్ప ఒక్కటేనా నేను చెప్పినట్టు చేసిన పాపాన పోయారా? పదిహేనేళ్ళయి కాపరాని కొచ్చాను...అప్పట్నుంచి చూస్తున్నానుగా ఆయనతంతూ. రాత్రి తెల్లవార్లూ దోమలతో నిద్రలేక చచ్చానుగదా, కాస్తంత పెందరాళేలేచి, నీళ్ళపొయ్యిలో నిప్పు తగలేసి కాఫీ డేగిసాకు నీళ్లుపడేస్తే ఈపాటి కవి కాగవూ? ఆ చేత్తోటే కుంపటంటించి, గిన్నెలో నీళ్ళట్టి డికాక్షను దింపేసే, లేవగానే పాలు వెచ్చబెట్టుకుని ఇంతకాఫీ గొంతుకలో పోసుకునేదాన్ని కాదూ?

ఎవర్ని ఉద్ధరించడానికో తెల్లవారు ఝామునే లేచి దేవుడిమందిరం ముందు కూర్చోవటం? సుందరకాండ పారాయణం చేస్తే, పెళ్ళాన్ని సుఖపెట్టినట్టవుతుంది గామోసు!

ఇంకా మీ నాన్న దేవతార్చన పూర్తి కాలేదమిటే. ఆయనే అనుకుంటే ఆయనకంటే తెల్రవైపోతున్నావు నువ్వు. లోపల చదువుకుని ఏడవటం యెందుకూ? పైనే అఘోరిస్తే నేనూ వింటానుగా. నా చెవు లేంపాపం చేసుకున్నాయే నా తల్లీ!

అదిగో గంట తీస్తున్నట్టున్నారు...నివేదనకి కాస్త పటికబెల్లం ముక్క అక్కడ పడేసిరా. ఇంట్లో దేవుడికి రోజూ నివేదన కావాలి కాబోలు! మొన్న ఏకాదశినాడు గోపాలస్వామిగుళ్ళోకి వెడదామని సాయంత్రం వచ్చేటప్పుడు కొబ్బరికాయ తెమ్మంటే, ఊరు గొడ్డోయిందన్నారు. గుళ్ళోదేవుడికి కొబ్బరికాయ దొరకదు కానీ, ఇంట్లో విగ్రహానికి పటిక బెల్లం పంపులకొద్దీ దొరుకుతుంది.

ఆ పూజయితే, కాస్తంత కుంపటంటించండి ఇలావచ్చి.

ఏమిటోనమ్మా వొళ్ళంతా పచ్చి పుంకులాఉంది. ఒక్కరాత్రి నిద్రలేక పోతే, ముప్పై లంఖణాలు చేసినంత నీరసం

ఉషశ్రీ పురాణపండ

వస్తోంది. ఈ వేసంకాలం ఎలా నడుస్తుందో కానీ మా అమ్మ, పగలూ రాత్రీ ఒక్కలాగే వేపేస్తోంది, చెప్పినమాట వినిపించుకోని మొగుడిలా.

అబ్బబ్బ! కిరసనాయిలు సీసాఅంతా అయిపోయిందా, లేదా? ఒక్క పూట కుంపటంటించడానికి సేరు నూనె కావాలి! ఇలా అయితే, సంసారం సాగినట్టే! అందుకే ఏపనీ ఆయనకు చెప్పను. మొన్నటికి మొన్న సంతకెళ్ళి అందరూ మూడణాలు చేసితెస్తే, ఈ మహానుభావుడు పావలా అర్ధణా చేసి తెచ్చారు! అక్కడికీ పంపుతరుగూ, పదలం పుచ్చాను! నేను లేకపోతే తెలిసేది, అయ్యగారికీ అమ్మాయికీనీ.

వారంరోజుల్నుంచిపోరుతున్నాను. పిల్లకీ ఈడొస్తోంది, రెండంటే రెండు పైట కండువాలు తెమ్మని. అలాగే అని వెళ్ళి ఇచ్చిన పదిపెట్టి భాగవతం పట్టుకొచ్చి దాని మొహానపడేశారు! ఆడపిల్లలికి చదువెందుకో? మా అమ్మ చదువుకుందా, అమ్మమ్మ చదువుకుందా? నేనేం చదువుకుని యేడిశానని!

అయితేనేం, రమ్మను! ఈ చదువులు వెలిగించినవాళ్ళని...వందలకి వందలు పోసి యేప్పేలూ, బియ్యేలూ చదువుకున్న పిల్ల ఒక్కతైయినా నాతో వాదించగలదేమో! మండోదరి రావణాసురుడి పెళ్ళామా, వాలి కూతురో ఒక్కత్తికి తెలీదు! వారంరోజులు పురాణానికెడితే తెలుస్తుంది వీళ్ళచదువు. గణపతి నవరాత్రుల్లో హరికథలు వింటే వచ్చే చదువు, నాలుగేసి యేళ్ళు చదువుతారు మళ్ళీనూ.

ఏమేవ్, నీకింకా రుక్మిణీ కళ్యాణం అవలేదా యేమిటి? కుంపటిమీద పాలు పొంగుతున్నట్టున్నాయి.

ఆయన నూతిదగ్గరకు వెళ్ళినట్టున్నారు. కాస్తంత కిందకి దింపి, కలిపి నాగొంతుకలో పొయ్యి. అప్పుడే ఏడున్నరయిందటే!

మూడు నెల్లనుంచి పోరుతున్నాను. పిల్ల ముచ్చట పడుతోంది ఒక్క రేడియో కొనమని. ఎందుకూ? నా మాటంటే లక్ష్యం ఉంటేగా?

సరిగ్గా నాలుగెకరాలన్నా పొలం లేదు. అరవై రూపాయల ముష్టిజీతం...అయితేనేం సుబ్బమ్మగారి మొగుడు మూడు వందలు పెట్టి కొన్నాడు!

వాళ్ళు రేడియో తిప్పినప్పుడల్లా, నా చెవుల్లో సీసం కరిగించి పోసుకోవాలనిపిస్తుంది. అక్కడికీ ఈ యేడాది నా వంటి మీద కిమా చెయించుకోనే లేదు.

అప్పుడే పొయ్యిలో నిప్పురాజేస్తున్నారేమిటే? ఈ వేళ ఆదివారమే కదూ? కాస్త ఆలస్యంగా అయినా చేసుకోవచ్చు వంట.

ఏమిటో మరీ నీరసంగా ఉంది. ఆ కవల గోడగూట్లో డబ్బాలో గోధుమనూక ఉన్నట్టుంది. కాస్తంత కరివేపాకూ, అల్లం వేసి కలియబెట్టండి. నువ్వెందుకే కదులుతావూ? అత్తారింటికెళ్ళాక ఎలాగూ చాకిరీ తప్పదు! అంతవరకూ అయినా హాయిగా కూర్చో.

ఇదుగో మిమ్మల్నే, ఈ గ్లాసు చెయ్యి కాలిపోతోంది. కాస్తంత చల్లారబోస్తారా?

నేను రెండు పురిషెళ్లు నీళ్లు నోట్లో పోసుకుని పుక్కిలించి వస్తాను.

రామ! రామ! ఏం నీరసమో కానీ... ఎవళ్ళైనా చూస్తే, నీళ్ళోసుకున్నాననుకుంటారు కూడాను. ఏం చెయ్యనూ...ఎవళ్ళ కష్టాలెవళ్ళకేం తెలుస్తాయి? వీళ్ళిద్దరికీ చేసుకొచ్చేసరికి ప్రాణాలుపోతున్నాయిరా భగవంతుడా!... ★



# కాశీహైమవతీ..శివరాత్రినయని..

“క్లాసులు తయ్యారుండానే లేస్తారను కుంటాను వీళ్లు; అసలు నిద్రనేది ఎలా ఉంటుందో ఎరుగుదురా అని? ఇంతకూ మిమ్మల్నె రిగినవాళ్ళందరికీ యిల్లూ, పెళ్ళాం, పిల్లలూ అనేవి ఏమన్నా ఉన్నాయా? ఆగమ్మ కొడుల్లా కీథులమ్మంట తిరగడమేనా? ఉద్యోగాలు కూడా లేవేమిటి వీళ్ళకు? ఇంకో ఉద్యోగంకూడా యెందుకూ? తిరగటానికే తీరిక లేకపోతూంటే... ఇలాటి వాళ్ళకు ఉద్యోగాలుకూడా యిస్తే యింక చెప్పుకోనక్కరేదు!

“లేకపోతే ఏమిటిదీ? తెల్లారిందో లేసేలేదో అప్పుడే సిద్ధం. వీళ్ళ తాతగారి ఆస్తి యేదో ఇక్కడ దాచబెట్టినట్టూ, అదెవళ్ళో దోచుకుపోతున్నట్టూను! ఇంతకూ మంచాలు ఎత్తారా? లేదా?

మీ కిదే చెప్పటం... ఈ వేళ భగవంతుడొచ్చినా సరే మీరు కదలటానికి వీల్లేదు! వాళ్ళకు పనీ, పాటా, యిల్లూ, పెళ్ళాం లేకపోతే యేం ‘బాబా’ వెనకాలో బాకా పట్టమనండి. పళ్ళూ, ప్రసాదాలూ దొరుకుతయి. అంతేకాని, నిక్షేపంలా కాపరం చేసుకొనే ఇళ్ళకొచ్చి, కట్టుకున్న వాళ్ళ కళ్ళనీళ్లు పెట్టించి, మిమ్మల్ని ఊరువెంబడి గంగిరెద్దులా తిప్పితే మాత్రం నేనూరుకోను సుమండీ!

“ఆదివారం వస్తుంది గదా, హాయిగా పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ నాలుగూ చేసుకుని నవ్వుతూ తిందామనుకుంటే కాబూలీ వాళ్ళల్లా సిద్ధం వీళ్ళు!

“అంటే అన్నానంటారుగానీ, ఈ ఇంట్లో బిక్కుబిక్కుమంటూ ఒక్క ప్రాణినీ యెలా ఉండగలను చెప్పండీ? ఆఫీసున్న రోజులే నయం! సాయంకాలమయినా, కాస్త తొందరగా ఇంటికొచ్చేవారు. ఈ ఆదివారం మరీ అధ్వాన్నం అయిపోతోంది!

“ఒక్క ఘడీ అయినా ఇంట్లో కూర్చుని కులాసాగా మాట్లాడుకోకపోతే, ఇంక పెళ్ళెందుకూ? మిమ్మల్నని ఏం లాభం లెండి... నా ఖర్మకాలి ఇలా అయింది. చదువుకున్నవారూ, ఉద్యోగం చేస్తున్నవారూ అయితే అచ్చటా—ముచ్చటా, ముద్దూ — మురిపెమూ తీరతాయని ఉబలాటపడ్డందుకు నాకుతగ్గశాస్తే జరిగింది! దాసీదానికి అంట్లు పడేశారా?

“చెప్పినట్టూ వినే మొగుడు ఉత్తినే దొరుకుతాడా! ఎవరో మా మేనత్తలాంటి దానికి, ఏ జన్మలో నోచిన ఫలం వల్లనో లభిస్తాడు! అందరి మొహాన్నా ఆ గీత ఉండొద్దూ... కాస్తంత మునిగిపోయిందేం లేదు, అలా కళ్ళప్పగించి వింటూ నిలబడకపోతే, కుంపటి విసరరాదూ? వీడు చంకదిగటం లేదుకదా! వీడుమాత్రం నా కొడుకు కాడేమిటీ? వెధవ పెంకితనం వీడూనూ...అబ్బబ్బ! ఏం పీకుతావురా! నాలుగూ వేసుకు తింటే గదా ఒంట్లో రక్తం పట్టడానికి... అదే లేందే పాలెక్కడుంటాయి! మా ఇంటి దగ్గరున్నప్పుడు ఎంత యిదిగా ఉండేవాడు! దిష్టి తగుల్తుందేమోనని రోజూ భయపడుతూనే ఉండేదాన్ని! ఇక్కడికొచ్చాక నక్కలా తయారయాడు! డబ్బాపాలు కూడా పొయ్యాలేమో, యింక! నా బాబు ఎలా అయిపొయ్యాడో! ఈ వెధవఊళ్ళో శుభ్రమయిన పెరుగూ, నెయ్యీ కూడా దొరకవు. మళ్ళీ చూస్తే కమ్మటూరుకూడాను! అంతా తెలుకు మీరిపోయింది!

“అక్కడికీ అత్తయ్య శతవిధాలా చెప్పింది. చెప్తేనేం... నా ఖర్మ ఇలా ఉంటే ఎవడు మాత్రం తప్పించగలడూ... ఆవిడ చెప్పినట్టు విని అక్కడే ఇంకో రెండు నెలలుంటే తెలిసేది అయ్యగారి పని! మీరేం బాధపడుతూంటారో అని ఊరికే ఇదయిపోయి మూడో నెలన్నా వెళ్ళకుండా వచ్చాను. అయినా నాకు మీ మీదఉన్న ఇది మీకు నామీద యేడిసిందా యేమిటీ? నా కంఠశోష తప్ప. అయినకాడికి మూడు వేలూ పుచ్చుకుని, లాంఛనాలూ సాగించుకుని ఒక్క నగన్నా నా మెడలో తగలేశారా! ఒక్క గొలుసు... ఈ గొలుసుకూడా నగేనా! మా ఇంట్లో దాసీదానికూతురుకుంది ... వాళ్లు నయం, ఏటా ఏదో ఓటి చేయించుకుంటూరు. నా బతుక్కి ఆ భాగ్యం కూడానా? అక్కడికీ నేనేం వాటికోసం ఏడవటమే లేదు. నాలో నేనే కుళ్లుతున్నాను! ఎప్పటికన్నా చేయించకపోతారా అని. ఆ ఆశే ఆశ. ఎండమావుల్లో నీరు దొరుకుతుందా? చేసుకున్నమ్మకి చేసుకున్నంతా! అక్కడికీ మా నాన్నతో చెప్పి సంక్రాంతికి రిసువాచీ పెట్టించాను. ఎలా అయితేనేం ఓ చీరగుడ్డ తెచ్చారు, నా మొహాన కప్పటానికి. చాకల్దానికి పారేద్దాం అనుకున్నాను... మీరేమన్నా బాధపడతారేమో అని ఊరుకున్నాను. అలా వింటూ కూర్చుంటారంతే ... బెల్లం కొట్టిన రాయిలా! ఆ కుంపటిమీద పాలు పొంగుతున్నట్టున్నాయి; కిందికి దింపి ఆ గిన్నెలో డికాక్షనుంది కలిపి నాకో గ్లాసెడు తగలేయండి. ముందు పాలగిన్నె దింపి, ఆ డబ్బాలోని రెండు గుప్పెళ్ళ కందిపప్పు చిన్న పప్పుగిన్నెలో పోసి, కుంపటిమీద తగలేయండి. వినిపిస్తోందా? అసలు నా మాటంటే లక్ష్యమా? ఏమన్నానా?, ఇరుగూ, పొరుగూ వింటే ఏమన్నా అనుకుని పోతారనన్నా లేదు. చూడండీ వాళ్ల సరోజిని మొగుడు వంటంతా చేసిపెట్టి, ఆఫీసుపని చూసుకుంటాడు. నా బతుక్కి అంతయోగం కూడానా! మళ్లీ ఆవిడ కాపరానికొచ్చి ఎనిమిది మాసాలయిందో, లేదో... జీడిమావిడి పిందెల నెక్లెసూ, గాజులజతా చేయించుకుంది. అవిక్షి చూట్టానికి నా మొహం దిక్కచచ్చిపోతోంది! ఆఖరికి ఈ నల్లపూసలకయినా బంగారం చుట్టించుకోలేక పోతున్నాను.

“శుభ్రమయిన రిబ్బనుముక్క కొనుక్కుందామంటే అణా డబ్బులుండవు చేతులో. వాళ్ళ రామలక్ష్మిని చూడండి... ఏ కొత్త సినిమా వచ్చినా, మొగుడుతో హాయిగా సైకిల్ రిక్షామీద పోతుంది. చిలకా-గోరింకల్లా అలా ఉండాలి మొగుడూ పెళ్ళాలంటే!”

“ఈ కాఫీ ఇలా తగలడిందేమిటీ? కొత్త పంచదార ఇలా పొయ్యండి. కొంచెం చల్లారబోసి ఇస్తే, మీ. కొంపేం మునిగిపోయిందనీ! అదిగో ఆఫీసు బంట్రోతొచ్చి నట్టున్నాడు. ఇంట్లో లేరని చెప్తాను. మీరు మాట్లాడకండి.” ★

## ఉషశ్రీ పురాణపండ



# కాళీహైమవతీ..శివాత్రినయనీ..

ఓసి...

మనోజ్ఞ నీరద నవోదయ కాల
విద్యుద్విలంబ మానాసిత వారివాహ
నివహోన్నత కైశిక!
మూగనోముల్ కోసలు శేరు
కన్నుదలగూసిన భాగ్యపు పెండ్రజీరలో
మాసరమయ్యె నీ యెడద మాగిన
నెయ్యపు తియ్య దొంతరల్.

—విశ్వనాథ]

"శివా, ఓ శివా!

ఏం వినిపించలేదేమిటి? హాసినీ తల్లి కడుపు బంగారంగానూ! అంతేలే! ఆతల్లి కడుపు బంగారం కాబట్టే, మీ అక్కచెల్లెళ్ళందరూ బంగినపల్లి మామిడిపళ్ళలా పుట్టారు. గ్యాస్‌లైట్ తీగెల్లా వెలిగిపోతున్నారు. అది సరేకాని ఒసే, నాకో చిన్న సంతోషవార్త వినిపిస్తానని చెప్పావు కాదేమే?

అయితే చూడమ్మాయ్!

మీ చెల్లికి శ్రావణపట్టీతో గాజుల జతా, జిగినీ గొలుసూ తెస్తారని మీ అమ్మ అనుకుందిట కాదూ? అనుకున్నట్టు కాక, వాళ్ళు శంఖాలతాపళ్ళెం ఒక్కటే తెచ్చేసరికి, చండీ రూపం ధరించి నానా బీభత్సం చేసిందట నే. అయితే ఆ రెండూ వచ్చేవరకూ కార్యం చెయ్యనన్నదట! బాగానే ఉంది మీ అమ్మ తెలివి! ఆవిడింకా యేదో కూతుళ్ళ సుఖం చూసుకుంటుందనుకున్నాను. పిల్లల సుఖం అంటే కట్టుకున్న మొగుడు ఒంటినిండా బంగారందిగెయ్యడమే నన్నమాట!

నీకు గుర్తుందా; నీకోసం నేను శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి చిన్నకథలూ, విశ్వనాథ సత్యనారాయణగారి నవలలూ బహుమతిగా తెచ్చినప్పుడు, అది హిందీ చదువుతూండటం చూసి దానికి ప్రత్యేకంగా ప్రేమచంద్ నవల 'గబన్' పంపించాను గుర్తుందా?

ఆ నవల అది చదువుతూ నీకు కథ చెప్తూంటే, నీకు కళ్ళనీళ్ళు తిరిగాయని చెప్పావ్ జ్ఞాపకం లేదూ? అంతకు ముందువరకూ నీకూ ఉండేదీ జబ్బు. అది చదివేసరికి నీ తిక్క తిరిగింది. నీకంటే మీ చెల్లి మరీ గోలపెట్టేది. పైగా మీ అమ్మ దాని బుర్రనిండా నగలతో నింపేసింది.

పెళ్ళయితే చాలు మేలిమి బంగారంతో మలామా చేయించేస్తారంది. నేను మొదటిసారి సంక్రాంతికి చేతుల్లూపుకుంటూ వచ్చినప్పుడు, మీ చెల్లికి నామీద ఎంతజాలి వేసిందో...పాపం...! అప్పటికింకా అది పైటకంతువా వేయటం లేదు. అందుచేత నే నామీద కొచ్చేసి, నాజేబులు తడిమి 'అయ్యయ్యో, పెద్దపండుక్కి బావ నెక్లెస్ తెస్తాడనుకుంటోంది. నెక్లెస్‌మాట ఎలా ఉన్నా, చిటికెనవ్రేలికి చిన్న ఉంగరం కూడా లేకుండా వచ్చాడు. మా అక్కతో చెప్తానుండు—నీతో మాట్లాడొద్దని...'

అని అది ఎగిరి గంతులేస్తుండగా, నువ్వు ఎడంచేత్తో సబ్బుబిళ్ళా, తువాలూ తీసుకుని కాళ్ళూ, ముఖం కడుక్కునేందుకు నీళ్ళిచ్చావ్, నవ్వుతూ. తెల్లబోయింది మీ చెల్లి!

## ఉషశ్రీ పురాణపండ

అప్పుడు దానికంత జ్ఞానం లేకపోయినా నీ ముఖకవళికల్నిబట్టి కొంత తెలతెలబోయినా నెమ్మదిమీద అర్థంచేసుకుంది. ఆరాత్రి నువ్వు గదిలోకి రావనుకుంది. పైగా తమలపాకులకు సున్నంరాసికూడా ఇవ్వవనుకుంది. నాతో చెప్పిందిలే అంతా. ఆరోజున మీఅమ్మ కొస్త ధుమధుమలాడుతూనే ఉంది. అయినా ఆవిడకు నా ఎదుట నిలబడి మాట్లాడటానికి భయం. పైగా నీ నోరంటే ఆవిడకు భయం అనికూడా నాకు మనపెళ్ళిలోనే తెలిసిందిలే.

ఇంతకూ చెప్పవచ్చేదేమంటే నువ్వు సాధ్యమయినంత త్వరలో మీ చెల్లిని మన యింటికి రప్పించే యేర్పాటుచెయ్యి.

ఆవిడ కోడళ్ళకావిడ చిన్నమెత్తుబంగారం పెట్టిందా? నే నిలా అంటున్నానని కాదు. ఆవిడ కిప్పటి కింకా నగలమీద మోజు పోలేదు.

ఈపోరు పడలేక కాదూ—మీ నాన్న—మహానుభావుడు, చచ్చిస్వర్గాన ఉన్నాడు—చల్లటివేళ తల్చుకోవాలి—బ్రతిమాలాడాయన. పిల్ల మెడ బోసిగా ఉండే, ఆ ఒంటిపేట గొలుసయినా దాని మెడలో పడెయ్యమని. అప్పుడు మీ అమ్మ ఏమంది...దాని మొహం...చిన్నపిల్ల మెళ్ళో యేవన్నా పెడితే; రోజులసలే బాగులేవా...యెవరన్నా చేతులో కారప్పూసపొట్లం పెట్టి, మిఠాయిఉండ పెట్టి పట్టుకుపోతారు—అని పైటచెంగుతో గొలుసు కప్పుకుంది. మొన్నటికి మొన్న గాజులు చెరిపించి యేదో చేయిస్తూన్నట్టుంది.

అసలు మీ అన్నయ్యలికి బుద్ధిలేదు. ఉత్తి మట్టిముద్దలే. వీధిలోకొస్తే, హమ్మబాబో...ఏం అహంకారం, ఏం దర్పం, ఏం భేషజం! నే నిలా అంటున్నానని నువ్వేం బాధపడకు. లేకపోతే ఏమిటే అది వీధిలో మీసాలు మెలేస్తారు, ఇంటిదగ్గర మనుషులే వాలిపోయి సలాం చేస్తారు. ఒక్కడు నోరెత్తితే యిల్లంతా గజగజలాడొద్దూ? చేరదీసి, ఆదరించినప్పుడు అదీ! చెయ్యాలి; దిగ్బంధం చెయ్యవలసిన స్థానానికి సమర్థత ఉండాలి. ఈ రెండూ పట్టుకెళ్ళి గంగలో కలిపితే...అలా వింటూ కూర్చుంటావు కానీ 'ఊఁ' 'ఆఁ' అనవేమే!

ఇప్పుడు చెప్తున్నాను నీకు, ఏదో వంక పెట్టి మీ చెల్లిని యిక్కడికి రప్పించావా, దాని కాపరం సాగుతుంది. లేదా మీ చెల్లి గుండెలమీద మీ అమ్మ కుంపటి పెట్టినట్టే అనుకో! నిజానికి అతను మంచివాడు కనక సరిపోయింది. మీ చెల్లిని మళ్ళీ ఓసారి 'గబన్' చదవమను. అది చదవలేనంటుంది

(12-వ పేజీ చూడండి)

### తీరని కోరిక

రాష్ట్ర ప్రభుత్వోద్యోగి
శివుని కొఱకై తపస్సు చేయగా
శివుడు ప్రత్యక్షమై:
శి:-నరుడా ఏమి నీకోరిక?
రా. ఉ:-స్వామీ! కేంద్ర
ప్రభుత్వోద్యోగుల
జీతాలు తగ్గించు.

—టి. వి. శాస్త్రి
హైదరాబాదు.

# శ్రీ హైమవతి శివాత్రినయని

(10-వ పేజీ తరువాయి)

కానీ 'వేయి పడగలు' చదివినా దానికి కొంత అర్థమవుతుంది. మీ అమ్మ కేమిటిలే కడుపు నిండిన బేరం. పురాణాలూ, హరికథలూ, పూజలూ, పుష్కర స్నానాలూ అన్నీ సాగిస్తుంది.

అయితే మీ అమ్మ బెజవాడ కనకదుర్గ సన్నిధానానికి వెళ్ళదు లే? అయితే ఆవిడ పంచాంగంలో యింకా గురుడు కన్యా ప్రవేశం చెయ్యలేదేమోలే! ఈవిడ ఈ యాత్రలకు పోసే డబ్బు పెడ్తే మీ చెల్లెళ్ళు ముగ్గురికీ మువ్వల వడ్డాణాలు అమిరేవి!

సరేలే, ప్రభుత్వమే పుణ్యం కట్టుకుంటోంది, వస్తువాహనాలు స్వాధీనం చేసుకుని. ఈలోగా మీ చెల్లి లాంటి వాళ్ళెందరు అవస్థపడాలో. మీఅమ్మ నోటికి భయపడికాదూ మీ మేనత్త కొడుకు నివ్వనంట, చింతచచ్చినా పులుపు చావదనీ, పళ్ళూడినా గొంతుపోలేదు!

కానీలే, ఆవిడ పుణ్యం బావుంది. మగాడై పుట్టవలసింది అసలు. అలా అయితే మరి మీ అందర్నీ ఎలా హింసిస్తుందిలే. అయినా ఏమిటో నాకు బుద్ధిలేక కానీ, మీ అమ్మ గొడవ నాకెందుకే. ఏదీ ఆ లాగూ, చొక్కా ఇలా పారెయ్యి. తిన్నది అరక్క ఏదో అనటం, దాన్తో నేను నీ మనస్సు పాడుచేసి బాధించటం, ఎందుకులే!

అహా,

నువ్వన్నావని కాదు. నాకు మాత్రం తెలవొద్దు లే ఆపాటి! ఎంతచెడ్డా, నిన్ను కన్న తల్లి, నాకు సాక్షాత్తూ అత్తగారూనూ. అంచేత ఆవిడకూ, ఆవిడకన్న కూతుళ్ళకూ నా సలాంలు.

మళ్ళీ నేను మరిచి పోతానేమో మీ మరిది ఎల్లుండిరాత్రి మేలులో వస్తున్నాడు.

నవ్వుతావెందుకే, మేలు నాలుగింటికే కదా వస్తుందీ, రాత్రి జనతా వస్తుంది. ఔనా? నాకు తెలుసులే, నీ కోరనవ్వు! కానీ ఈ ఎండలకు తాళలేక మేలు రాత్రిపూట ప్రయాణం చేస్తోందట. రాత్రి పదింటికి వస్తుంది. దాని తరవాత రావలసినదే కనక, జనతా ఫీంకరిస్తూ ఉదయం ఎనిమిదింటికి వచ్చి మూడువందల అరవై నిమిషాల ఆలస్యాన్నీ ఇక్కడ దులుపుకుంటుంది. తెలిసిందా?

ముందు నీ మృదుహస్తంతో ఆ పాడు సిగరెట్టొకటి నా పెదవులమధ్యనుంచి అగ్గిపుల్ల గీయగదవే అలినీలవేణీ, శివారాధ్య సుందరీ... ఔనుకానీ ఒసే, ఇలా మాడూ, మీనాన్న మీయింట్లో అందరికీ ఆదిశక్తి స్వరూపంయొక్క పేర్లే పెట్టాడేమే! మీ అమ్మ పరాశక్తి కనకనా!

ఏదో మీనాన్న ఏంచేస్తే నాకెందుగ్గానీ. తొందరగా అగ్గిపుల్ల ముట్టించు. వారంరోజుల్నుంచి రోజూ కాలేజీకి ఆలస్యమే అవుతోంది. ఈవేళకూడా ఇంతే అయితే, ఆయన మూలుక్కుంటాడుకూడా. పాపం! మా ప్రిన్సిపాలుకూడా మీ పెద్దన్నయ్య లాంటివాడే నే. బహు సౌమ్యుడు సుమా.

ఊఁ లేచి చంటాడు సంగీతం మొదలెట్టి పట్టున్నాడు మాడు... సెలవా దేవీ!" ★




# విక్రమార్కుని సింహాసనం

(10 వ పేజీ తరువాయి)

ఇటొచ్చేశాను. అంతేగా."

"మరి ఇపుడెక్కడ మా టాడ్డా అండి?" అన్నాడు రాజు గజగజ వణికిపోతు.

"ఎందుకు మాట్లాడ్డు... నేనంటే ఎంతో గౌరవం. కావలిస్తే నీకు ఛాన్సిప్పిస్తా కాని...అలా వణికిపోతున్నావెందుకు?"

'భయభక్తుల మూలాన్నండి.'

'నామీదే? ఆ యాక్ట బాబోయ్!' అన్నాడు పక్కాయన.

'కాగు మరి నా షోత్తూ దిలీప్‌కుమార్ నేస్తాలు మీరు! ఒక్కసారి ముట్టుకోనిస్తారు?'

'కానీ, నిన్ను నిరుత్సాహపరచడం ఆటే ఇష్టం లేదు నాకు.' అని చూపుడు వేలు జాచాడు రామనాధనాథం.

ధనాధన ధనాధనమంటూ ఎలక్ట్రిక్ రైలు వెళ్ళిపోయింది.

తుళ్ళిపడి మెలుకువ కళ్ళునులుపుకున్నాడు రైలుగేటుకు చేరబడ్డ రాజు. (సశేషం)